telugubooks Digitally signed by telugubooks DN: cn=telugubooks, givenName=telugubooks, c=Andorra, l=AD, o=telugubooks, ou=telugubooks.tk, Reason: I am the author of this document

# నిజాలు

ఒకసారి ఒక మేక పచ్చిక మేస్తుంటే హఠాత్తుగా ఓ పులి అక్కడికి వచ్చింది.

మేక కంగారుగా అటు ఇటు చూసింది. పారిపోవడానికి అసలు అవకాశమే లేదు.

చటుక్కున మేక మెదడులో ఓ ఆలోచన మెరిసింది.

"మనిద్దరి గురించి మూడు నిజాలు చెబుతాను. అవి నిజాలే అయితే నన్ను విడిచి పెట్టు. లేకపోతే తినేయ్" వినమ్రంగా అంది పులితో మేక. పులి అందుకు అంగీకరించింది.

"నువ్వు మిగతా పులుల్ని కలిసి నప్పుడు నేను దొరికితే విడిచి పెట్టానని చెబితే అవి చచ్చినా నమ్మవు. అవునా?" అడిగింది మేక. అవునన్నట్లుగా తలూపింది పులి.

"అలాగే నేను మిగతా మేకల్ని కలిసినపుడు పులి నన్ను పట్టుకుని చంపకుండా విడిచిపెట్టిందంటే నమ్మవు" రెండో నిజం చెప్పింది మేక.



"మరి మూడో నిజం ....... ?" పులి అడిగింది.

'మనిద్దరం కలిసిన తరువాత నువ్వు నన్ను చంపకుండా వాతో ఇంత సేపు ముచ్చటిస్తున్నావు అంటే నీకు ఆకలిగా లేదు. ఇది మూడో నిజం'

'నిజంగా నీవు చాలా తెలివి గల దానివి. అందుకే ఈసారి నిన్ను చంపకుండా విడిచి పెడుతున్నాను. మళ్ళీ కలుసుకున్నప్పుడు మాటలే ఉండవు. గుటుక్కున నిన్ను మింగేస్తాను. ఇది నేను చెప్పే నిజం గుర్తు పెట్టుకో" అంది పులి.

"నేను మరో నిజం చెబుతున్నాను. పొరబాటున కూడా మరోసారి నీకు చిక్కను ,తెలుసా ?" అంటూ తుర్రుమంది బుజ్జిమేక.

Stories for kids- Hudnreds of telugu books.. Just a click away- www.telugubooks.tk
Listen telugu audio books online.
Free telugu books. Telugu Pdf books online…